

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కవిటి : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం నెలకుంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ దివస్ లో భాగంగా కళాశాల పరిసరాలను శుభ్ర పరిచారు. కళాశాల మైదానంలో అపరిశుభ్రంగా వున్న చెత్త చెదారాన్ని పోగు చేశారు, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు చెత్త సేకరించి తగులబెట్టారు. కళాశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. జె. పాపారావు, కళాశాల సిబ్బంది, ఎన్.ఎస్. ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : కొడుకు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని నియోజకవర్గ శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రూపాయల కిలో బియ్యం అందించి బడుగుల గుండెల్లో చెరగని ముద్ర వేశా రని అన్నారు. రాజకీయాలను అన్ని వర్గాల వారికి దగ్గరగా చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నా రు. రాజకీయ చైతన్యంతోనే ప్రజా చైతన్యం తద్వా రా అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి అని తెలిపారు. ఆయన సేవలను బడుగు బలహీన వర్గాలు వారు మరువలేనివని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం గాడిన పడ్డాయి అన్నారు. గత పాలకులు కారణం గా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని చంద్రబాబు నేతృ త్వంలో సంక్షేమం వైపు నడివిస్తున్నట్లు వివరిం చారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 525 టిడ్కో ఇల్లు మంజూరు చేసి లబ్ధిదారుల పేరిట నిర్మాణాలు చేపట్టామని గత వైసిపి పాలనలో

కొంతమంది లబ్ధిదారుల పేర్లు తొలగించి కొత్తవారిని నియమించారని గతంలో డిడి తీసిన ఏ ఒక్కరిని తప్పించేందుకు నిబంధనలు వర్తించ వని తెలిపారు. కూటమిని ప్రజలు నమ్మి ఓట్లు వేశారు అని వారికి సేవ చేయటం లక్ష్యంగా భావి స్తున్నామన్నారు. టిట్కో 525 ఇల్లుకు మొదట డిడి తీసిన వారికి మాత్రమే అందిస్తామన్నారు. పిచ్చి మొక్కలను కొట్టిన ఎమ్మెల్యే... స్థానిక జొన్నవలస ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను ఎమ్మెల్యే కూన రవికుమార్ కత్తి పట్టి మొక్కలను కొట్టారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో కీలకమని తెలిపారు. అలాగే పట్టణాలు గ్రామాల్లో చెత్త నుండి సంపద సృష్టించే మార్గాలు చాలా ఉన్నా యని వివరించారు. అన్ని గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పరిశుభ్రత పాటిం చాలన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన గ్రామాలు సమాజాలు నిర్మించబడతాయన్నారు. రక్తదాన శిబిరం... ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మె ల్యే రవికుమార్ రక్తం శిబిరాన్ని ప్రారంభించారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్త దానం ద్వారా మరో నాలుగు ప్రాణాలు కాపా డవచ్చు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మోహన్ రావు, సురపు నాయుడు, మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తెలు గుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - మందస : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జంతు శాస్త్ర అధ్యాపకులు చింతాడ శరత్ బాబు అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్య క్రమ ంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మందస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగ ణంను శుభ్రపరుస్తూ విద్యార్థులకు పరిసరాల పరి శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు సోమేశ్వరరావు బి.ప్రవీణ్ కుమార్ జి.వినయ్ కుమార్ సాప నరేష్ కే.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మాజీ ముఖ్య మంత్రి, విశ్వవిఖ్యాత నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సంతబొమ్మాళి మండలంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంతబొమ్మాళి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్, మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, కింజరావు ఎర్రంనాయుడు విగ్రహాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం ప్రతి ఒక్కరిది కావాలి

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం ప్రతి ఒక్కరిదీ కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని తెలుగు ముసలయ్య కాలనీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్య క్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్ వన్ గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతోపాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అనంతరం స్వచ్ఛందర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కమిషనర్ ప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆమె నేత్రాలు సజీవం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక పి.యన్ కాలనీ 7వ లైన్‌లో నివాసం ఉంటున్న తిర్లింగి అన్నపూర్ణమ్మ (73) మస్సివ్ హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. వారి నేత్రాలు దానం చేయాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులు (తీర్లింగి. రమేష్,రోహిణి కుమారి,రవి ప్రసాద్, రోజా కుమారి) మరియు రెడ్ క్రాస్ ప్రతినిధి నారా హర్షవర్ధన్, రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు గారికి తెలియ జేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి సుజాత, సహాయకులు పి.సుమతి ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు. నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

ఘనంగా అన్న ఎన్టీఆర్ 29 వర్ధంతి

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి. కొత్తూరులో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి ఈ సందర్భంగా పాత పట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు పిలుపు తో పార్టీ నేతలు దివంగత మహానేత ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలు విరాజెలల్లి నివాళులు అర్పి ంచారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు కొత్తూరు. మండల టీడీపీ నేతలు అగతముడి మాధవరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాతల గాంధీ ,హంస సర్పంచ్ ప్రతినిధి మజ్జి వెంకట్రావు, చోడవరపు రాము, చోడవరపు వెంకటరమణ, ముగితి కృష్ణారావు, పాలవలస గోవిందరావు, ఆశపు గణేష్, గుదబండి మహేష్, పైల కృష్ణారావు, వైశ్య రాజు నీలకంఠ రాజు, ఉర్లాపు ధాలి, కొత్తపల్లి శ్రీను, ఆలబిల్లి రవి, జనసేన కార్యకర్త గోరుశెట్టి నాని, మదనాపురం పంచాయతీ నుంచి సుర వరపు మోహన్ రావు, వెంకటాపురం గ్రామము నుండి గండికోట వెంకటరావు, సన్నిబోయిన లక్ష్మణరావు, ఉమ్మడిశెట్టి వెంకటేష్, బెవర గోవిందరావు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతపట్నం./. కొత్తూరు : పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో పాత పట్నం కార్యాలయంలో "ఎన్టీఆర్ వర్ధంతి" మరియు "లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" (మహా రక్తదాన) కార్యక్రమంలు జరిగాయి. నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయ కులు, కార్యకర్తలు, నందమూరి అభి మానులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలోపాల్గొని, రక్తదానం చేశారు. అన్న ఎన్టీఆర్ కు ఘణమైన నివాళులు అర్పిచారు. కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు పాల్గొన్నారు.

పలాస : టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు యుగ పురుషుడని టిడిపి నాయకులు లోడగల కామేష్ యాదవ్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గ బస్టాండ్ ఆవరణలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీ యాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని, సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులను నెల కొల్పారన్నారు. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టించి గిన్నిస్ రికార్డు సాధించారని గుర్తు చేశారు. 13 ఏళ్ళ రాజకీయ జీవితంలో 1983, 1984, 1985 వరుసగా మూడేళ్ళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత, ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు . తెలుగు దేశం పార్టీ అధినేతగా చైతన్య రథంపై ఆయన చేసిన యాత్ర సంచలనం సృష్టించిందని, బిజెపి అగ్రనేత అద్వానీ మిగతా నాయకులకు రథయాత్రలకు ఎన్టీఆర్ యాత్ర ప్రేరణగా నిలిచిందన్నారు. పేద ప్రజలను ఆదుకునేందుకు టిడిపి అధినేత ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డొక్కరి శంకర్, బిద్రి గోపాల్, దడియాల నరసింహులు, ఉప్పాడ పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి : ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలో మంజూరైన ఉపాధి హామీ పనులు నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. శనివారం జరిగిన మండల బడ్జెట్ సమావేశంలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 62842 మిగులు బడ్జెట్ గా సభ్యులు ఆమోదం తెలిపారు. ఎంపీపీ తమ్మినేని భారతమ్మ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో కొర్లకోట ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సవరణ మిగులు బడ్జెట్ 54,842 రూపాయలుగా ఆమోదించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు టైడ్, అన్ టైడ్ నిధులు 50 లక్షల 36,560 సవరణ ప్రతిపాదన పనులు గ్రామాలలో మేరకు పనులు జరుగుతున్నట్లు వివరించారు. 25 -26 ఆర్థిక సంవత్సరానికి గాను 66 కోట్ల 25 లక్షల 10000 రాబడులు కాగా జీతభత్యాలు, మండల ప్రాదేశిక సభ్యుల గౌరవ వేతనం, మండల పంచాయతీ కార్యదర్శుల జీతాలతో 66 లక్షల 22 వేల 2000 రూపాయలు వ్యయంగా చూపించారు. దీంతో 25 -26 ఆర్థిక సంవత్సరానికి గాను 62,842 మిగులు బడ్జెట్గా ఆమోదం తెలిపారు. ఎంపీడీవో వెంకట్రావు, సూపరిండెంట్ వాసుదేవరావు, ఈవోపీఆర్డి గోపాల్ రావు, జడ్పిటిసి బెండి గోవిందరావు ఎంపిటిసిలు బొడ్డేపల్లి సుగుణ, కూటుకుప్పల ఉషారాణి, పొన్నాడ అనసూయమ్మ ప్రతినిధులు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, నీటి సంఘాల ప్రాజెక్టు అధ్యక్షులు ధిల్లీ శ్వరరావు, ఇం గురుగు బెల్లి సీలారావ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మృతి

ఉంగరాడమెట్ట, దన్నానపేట గ్రామాల్లో విషాధచాయులు

స్నేహితులతో కలిసిన చివరి క్షణాలు అవే...

విశాలాంధ్ర - ఆమదాలవలస : పాలకొండ - శ్రీకాకుళం రోడ్డులో శుక్రవారం సాయం త్రం ఉప్పినివలస-అక్కులపేట దరిలో జరిగిన సెల్ఫ్ యాక్సిడిరట్‌లో ఆర్మీ జవాన్ గొర్లె దుష్యం త్(చిన్ని) అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు తల్లిదండ్రులు ఉంగరామెట్టలో స్థిరనివాసం ఏర్పా టు చేసుకున్నారు. అయితే సంక్రాంతి రోజులు కావడంతో సొంతూరు దన్నానపేట వెళ్తూ.. మార్గ మధ్యలో ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద జరిగిన వెంటనే చిన్ని మృతి చెందగా... స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చినట్లు తెలుస్తోంది. తక్షణమే రోగాలు జేమ్స్ ఆసు పత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందిన ట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలిసిన ఉంగరా మెట్ట, దన్నానపేట గ్రామాల్లో విషాధచాయులు అలుముకున్నాయి. స్నేహితులతో కలిసి చివరి క్షణాలు అవి... పాలకొండ పట్టణంలోని చిన్ని ఒక ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యనభ్యసించారు. సంక్రాంతి సెలవు లకు రావడంతో పండగ పూర్తయి ఇంకా ఉద్యో గాలకు అందరి చేరుపోతున్న తరుణంలో శుక్ర వారం పాలకొండలో పూర్వపు విద్యార్థుల సమా వేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్ని అందరితోపాటు ఆనందంగా గడిపి తాతగారిల్లు దన్నానపేట బయల్దేరి వెళ్లిన సంద ర్భాన ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రుల... మృతుడు చిన్ని తల్లిదండ్రులు గొర్లె జగన్నాధ రావు, రమాదేవీలు కన్నీరుమున్నీరుగా విల పిస్తున్నారు. తండ్రి ఉంగరాడమెట్ట వద్ద ఒక ప్రైవేటు కంపెనీల్లో వెల్డర్‌గా పని చేయగా, తల్లి రమాదేవీ గృహిణిగా ఉన్నారు. కొడుకు ఆర్మీలో చేరి దేశ రక్షకుడుగా, తమ కుటుంబానికి ఆర్థిక రక్షకుడుగా ఎదిగి ఆదుకుంటున్నాడు. ప్రమాదంతో ఆ కుటుంబానికి పెద్ద షాక్ తగిలింది. మృతుడుకు అన్నయ్య ఒక్కరూ ఉన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం మండలం అక్కుపల్లి కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షులు సూరాడ మోహన్ రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు పేదల గుండెల్లో నిలిచిపోయావని అన్నారు అలాగే ప్రతి ఒక్క పేదవాడికి 2 రూపాయలు బిలో బియ్యం ఎంతో ఉపయోగం పడిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఈశ్వరరావు కర్ని రమణ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు బి శశిభూషణ్ దాసరి జై జై రావు టి చాణిక్య బి శివ పి. సాంబమూర్తి ఎస్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏపిఎం గొడబ ప్రసాదరావు అన్నారు. శనివారం మండలం పల్లిసారధి జిపి లోగల మంచినీళ్ల ట్యాంక్ ఆవరణం, హైస్కూల్ ప్రాంగణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమును సెర్ప్ ఏపీఎం, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకులు షణ్ముఖరావు, డ్వాక్రా మహిళా సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏపీఎం గొడబ ప్రసాద రావు అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ అందరు చేత చేయించారు. హైస్కూల్ ఆవరణలో ఉన్న చెత్తను, మంచినీళ్ళ ట్యాంక్ ఆవరణలో ఉన్న చెత్తను తొల గించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గొడబ ప్రసాద రావు పంచాయతీ సెక్రటరీ భరాటం మణికంత, ఇంజ నీరింగ్ అసిస్టెంట్ ప్రవీణ్,స్థానిక సర్పంచ్ బత్తిన కుసుమ హేమంత్, టీడీపీ నాయకులు షణ్ముఖరావు, యయటి రావు, విశ్వనాథ్, మహిళలు పాల్గొన్నారు

స్వచ్చాంధ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : స్వచ్ఛాంధ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవు తుం దని సంతబొమ్మాళి మండలం ప్రత్యేకాధికారి తిరుమలరావు అన్నారు. శనివారం సంతబొమ్మాళి పంచాయితీలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, పి. జయంతి ప్రసాద్, ఈఓఆర్ డి పద్మజ, బీసీ హాస్టల్ వార్డెన్ రామరావు, అగ్రికల్చర్ ఆఫీసర్ ఆర్. అప్పా రావు, ఉపాధి హామీ పథకం ఏపీఓ నరసింహమూర్తి, మండల పంచాయితి కార్యదర్శిల సంఘము అధ్యక్షులు, సంతబొమ్మాళి పంచాయితి కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

రైలు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పలాస : సంక్రాంతి పండుగలకు స్వగ్రామాలకు వచ్చి తిరిగి వెళ్లే సమయంలో రైలు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని జీఆర్‌పి హెచ్ సి సోమేశ్వరరావు అన్నారు. శనివారం పలాస రైల్వే స్టేషన్‌లో ఆర్‌పిఎఫ్ సిబ్బంది సాహూ, లత మరియు చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్ వైజర్ బాల సరస్వతితో కలిసి ప్లాట్ ఫాంపై ఉన్న ప్రయాణికులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా హెచ్‌సి సోమేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా రైలు ప్రయాణికులకు రైల్లో రాకపోకలకు ఇబ్బందులకు గురి కావద్దని,అలాగే వెంట తెచ్చుకున్న వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు. రైల్లో ప్రయాణించేటప్పుడు తెలియని వ్యక్తుల వద్ద ఆహార పదార్థాలు తీసుకోవద్దని, అక్రమంగా గంజాయి తరలించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైల్లో డోర్ దగ్గర ఎవరు కూర్చోవద్దని అలాగే అనుమానాస్పద రీతిలో 18 సంవత్సరములోపు బాల బాలికలు ఎవరైనా ఒంటరిగా కనిపించినప్పుడు 1098 కు సంప్రదించాలని కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - టెక్కలి : ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సూర్యా రావు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమం వైద్య సిబ్బందితో నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బందితో కలిసి దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా భారతమాతకు సేవ చేయడం మన కర్తవ్యం అని, పరి శుభ్రతకు కట్టుబడి ఉంటానని మరియు దీనికోసం సమయాన్ని కేటాయిస్తానని, సంవత్సరానికి 100 గంటలు వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పనిచేస్తానని, నేను చెత్త వెయ్యను ఇతరులను చెత్త వెయ్య నివ్వనని నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డాక్టర్ సూర్యారావు మాట్లాడుతూ ఆస్పత్రిలో ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వచ్చిన రోగులు కూడా తొందరగా కోలుకొని సంతోష వాతావరణంలో గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ గురుకులాన్ని అభివృద్ధి చేస్తాం

సంప్రదాయ గురుకులాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రపంచంలోనే ఏకైక కూచిపూడి గురుకులంగా ఉన్న సంప్రదాయ గురుకులాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సంప్రదాయ గురుకులాన్ని పరిశీ లించి అభివృద్ధి పనులపై డైరెక్టర్ స్వాతి సోమనాథ్ తో చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్పస్ ఫండ్ తో సంప్రదాయ గురుకులన్నీ అభివృద్ధి చేయాలని సూచించి నట్టు చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడుల సహకారంతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సూచనలతో కార్పస్ ఫండ్ ను సేకరిస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే గురుకులంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని త్వరలోనే పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి చేపడు తామని వివరించారు. కూచిపూడి తెలుగు వారి నృత్య రూపకమని, పేర్కొన్నారు. పేద, గిరిజన విద్యార్థులను గొప్ప నాట్య కళాకారులుగా తీర్చిదిద్దాలనే కుతూహలంతో స్వాతి సోమనాథ్ ప్రారంభించిన సంప్రదాయ గురుకులం ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ స్వాతి సోమనాథ్ ను అభి నందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యార్థినిలను ఎమ్మెల్యే శంకర్ పరిచయం చేసుకున్నారు. క్రమశిక్షణతో మెలిగి జిల్లా ఖ్యాతిని, కీర్తిని దేశ నలుమూలల చాటాలని వారికి సూచించారు.

మాజీ సైనికుడు మృతి

విశాలాంధ్ర - టెక్కలి : మండలం గూడెం గ్రామానికి చెందిన మొదటి ఆర్మీ సైనికుడు గుజ్జు ఢిల్లీశ్వరరావు (90) శనివారం ఉదయం తీవ్ర అస్వస్థకు గురై మృతి చెందారు. గ్రామానికి చెందిన మొదటి సైనికుడిగా, రెండో కార్గేల్ యుద్ధంలో పాల్గొన్న ఈయన మృతి పట్ల గ్రామస్తులు మరియు టెక్కలి మాజీ సైనికులు సంఘం ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఢిల్లేశ్వర్ రావుకు భార్య విజయలక్ష్మి, ఇద్దరూ కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అనంతరం సైనికులు మాట్లాడుతూ ఆ గ్రామానికి స్ఫూర్తిగా నిలిచిన సైనికుడు మృతి చెందడం చాలా బాధాకరణంఅని అన్నారు. ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకొని, ఇప్పటికీ గ్రామంలో చాలా మంది యువకులు దేశాన్ని సేవలందించేందుకు ముందుకు అడుగులు వేస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలు ఎన్నటికైనా ఆ గ్రామానికి తీరనిలోటు అని కొనియాడారు. అనంతరం గ్రామంలో ఆయన అంత్యక్రియలు పూర్తి చేశారు. మాజీ సైనికులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : పేదల అభ్యున్నతికి కృషిచేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, సినీ నటుడు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామా రావు 29 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో కవిటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. చీపురు చేతపట్టి అశోక్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రమైన కవిటి మూడు రోడ్ల కూడలి లోఉన్న ఎన్టీఆర్ విగ్రహంకు ఆయన తో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఒక గొప్ప నటుడు, ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. 1982 మార్చి 29 వ తేదీన తెలుగుదేశం పార్టీ పేరుతో రాజకీయ పార్టీ స్థాపించి రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించు కొన్న ఘనత ఆయనకే దక్కు తుందన్నారు. పేద బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ బెహరా మురళీ మోహనరావు, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్, మాజీ జడ్పిటిసి సభ్యులు బి రమేష్,పి కృష్ణారావు,జెడ్ ఆర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో, కూటమి నాయకులు ఎస్.వి.రమణ, మణిచంద్రప్రకాష్, కోర్రాయి వాసుయాదవ్, ఎస్వి రమణ, భీమ రౌలో, బి.తిరుమల కుమార్, తమరాల హరినాథ్,వజ్జ రంగారావు,బి సురేష్,కే లక్ష్మి,భావన కామేశ్వర రావు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం సహలాలపుట్టుగ గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా సీసీ రోడ్డు పనులకు ప్రభుత్వ విప్పు బెందాలం అశోక్ చేతుల మీదుగా సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు ప్రభుత్వ విప్పు బెందాలం అశోక్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థపై పలు సూచనలు

విశాలాంధ్ర-జలుమూరు: చైల్డ్ అండ్ హెడ్లైం రెస్క్యూ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం జలుమూరు మండలం చల్లవానిపేట జంక్షన్ లో వివిధ షాపుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు బాల కార్మిక వ్యవస్థపై బాలలు మరియు వారి భద్రతపై మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అందించు సేవలపై షాపు యజమానులకు అవగాహన కల్పించారు 18 సంవత్సరాల నిండని బాలలను పనిలో ఉంచరాదని యజమానులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ సైలెస్ కుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ ఎస్ వైకుంతరావు పోలీస్ డిపార్ట్మెంట్ కె ఎస్ సి ఎఫ్ సర్వ శిక్షణ అభియాన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అధికారులు దృష్టి పెట్టాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-నరసన్నపేట: జిల్లాలోని అధికారులందరూ పరిశుభ్రతపై అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛాంధ్ర పేరుతో పారిశుధ్య పనులను ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తితో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పంచాయితీ గ్రామాల్లో కూడ పరిసరాల పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించి, ఆరోగ్యకరమైన గ్రామాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య పనులు ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తితో కలిసి, పరిసరాలు పరిశుభ్రంగా చేశారు. అలాగే స్థానిక విలేకరుల కాలనీలో మహిళలకు పొడి, తడి చెత్త గూర్చి అవగాహన కల్పించారు. ప్రధాన రహదారిలో శాఖ గ్రంథాలయం వెనుక అపారిశుద్యం నెలకొని ఉండటంతో జిల్లా కలెక్టర్, అసహనం వ్యక్తం చేశారు. అంతేకాక పట్టణంలో పల్లిపేట, ఇందిరానగర్ కాలనీల్లో పారిశుద్యం పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఈ వ్యవస్థ పట్ల దృష్టి సారించి, అభివృద్ధి చేయటం పట్ల ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వార్డు మెంబర్, బతకల సంతోషి, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్, భైరి భాస్కరరావు, పూతి రమణ, అడపా చంద్రశేఖర్, జామి వెంకటరావు, పీస కృష్ణ, సకలాభక్తుల గోవిందరావు, కన్నేపల్లి ప్రసాద్, తహశీల్దార్, టి.సత్యన్నారాయణ, ఎంపిడిఓ, బి.మహుసూధన రావు, ఏపిఓ, యుగంధర్, పంచాయితీ ఈఓ, పి.ద్రాక్షాయిణి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ కాలేజ్ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం

- గత ప్రభుత్వం బకాయిలను తాము భరించాల్సి వస్తోంది
- గత ఐదేళ్లలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది
- నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీని పరిశీలించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రూరల్ మండలం సింగుపురంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజ్ ను త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని సింగపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాలను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. గత ప్రభుత్వంలో బకాయిలు నిలిచిపోవడం వల్లే కాంట్రాక్టర్ పనులను సగంలో నిలుపుదలు చేశారని చెప్పారన్నారు. కాంట్రాక్టర్ తో తాను చర్చించగా రెండున్నర నుంచి మూడు కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లిస్తే పనులను ప్రారంభిస్తానని కాంట్రాక్టర్ వివరించాడని శంకర్ తెలిపారు. తాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో చర్చించి పనులు మరలా ప్రారంభించేలా కాంట్రాక్టర్ కు సూచన చేయడం జరిగిందన్నారు. తన నియోజకవర్గంలో ఉన్న ఈ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి తాను బాధ్యత వహిస్తానని తప్పనిసరిగా నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల వేలాదిమంది విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో మంజూరైన కళాశాల గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా నిర్మాణ దశలోనే నిలిచిపోవడం బాధాకరమన్నారు. నియోజవర్గంలో ఒక్క శాశ్వతమైన పథకం కూడా చేయకపోవడంతో ప్రస్తుతం ఆ పనుల భారం కూటమి ప్రభుత్వంపై పడుతోందని పేర్కొన్నారు. త్వరలోనే స్టేడియం నిర్మాణాన్ని కూడా పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని వివరించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- స్పెషల్ ఆఫీసర్ మరియు పశుసంవర్ధక శాఖ జెడి డా. కె రాజగోపాల్

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో పరిసరాల పరిశుభ్రత గ్రామాల్లో అందరి బాధ్యతని స్పెషల్ ఆఫీసర్ మరియు పసు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ కె రాజగోపాల్ రావు అన్నారు. శనివారం మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి మరియు పశు వైద్యశాల తదితర గ్రామ పరిసరాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు చుట్టు ఉన్న పిచ్చి మొక్కలును ఆయన తొలగించి పరిసరాలలో ఉన్న చెత్తా చెదారాన్ని దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రతీ నెల మూడవ తేదీ శనివారం ప్రతీ ఆఫీసులతో పాటు ఆసుపత్రి మాస్ క్లీనింగ్ లో అందరూ పాల్గొనే కార్యక్రమము ఉంటుందని, గ్రామాల్లో ఈగలు దోమలు దరి చేరకుండా ప్రతీ ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెల మూడవ శనివారం ప్రతిఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రతను పరిశీలించి ఆ ప్రాంతంలో మొక్కలు నాటించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. మార్చిలో శనివారం ప్లాస్టిక్ బ్యాగులు బయటపడేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం పశు వైద్య ఆసుపత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవికుమార్ డాక్టర్ శ్రీనాథరావు డాక్టర్ రవికుమార్ స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ ఈవో పి ఆర్ డి పద్మావతి ఎపిఒ రమణారావు పంచాయతీ సెక్రెటరీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా చూడండి

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-మెళియాపుట్టి: గ్రామాలలో జరగనున్న సిమెంట్ రోడ్లు, భవనాలు తదితర పనులలో పూర్తిస్థాయిలో నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా సంబంధిత సిబ్బంది చూడాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని గోకర్ణపురం సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి గ్రామంలో జరిగిన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపిస్తే దీనికి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చిన్నహంస గ్రామంలోని పల్లెపండగ రహదారిని పరిశీలించారు. పరికరంతో రహదారి మందం, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. రహదారి నిర్మాణం గూర్చి ఇంజినీరింగ్ సహాకుడిని ప్రశ్నించారు. గోకర్ణపురం గ్రామసచివాలయాలన్ని సందర్శించి, స్వచ్ఛదివస్ కార్యక్రమం ద్వారా పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. సచివాలయ భవనం వద్దనున్న పొదలు తొలగించాలని తెలియజేస్తూనే, కార్యదర్శి అందుబాటులో లేకపోవ డంతో అధికారులను ప్రశ్నించారు. కార్యదర్శి సంతలక్ష్మీపురం పంచాయితీ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎంపిడివో నరసింహప్రసాద్ పండా, తహసిల్దార్ పాపారావు, వివిధ శాఖధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని కిరణ్ పరామర్శ

విశాలాంధ్ర-టెక్కలి : మండలంలో స్థానిక తలగాం గ్రామంలో నివాసం ఉంటున్న సిగిలిపల్లి రామారావు ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ తన స్వగ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తన ప్రగడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మేమున్నామంటూ ధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శలో ఆయనతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో: పరామర్శిస్తున్న కిరణ్: 18ఎస్కెఎల్ఎం27

స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-రణస్థలం: విశాలాంధ్ర రణస్థలం మండల పరిషత్ కార్యాలయం లో స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని నాయకులతో కలిసి చేపట్టిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, కూటమీ నాయకులు జగన్నాథం నాయుడు అధికారులు ఎంఆర్వో ప్రసాద్, ఎండీవో ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు : మండల కేంద్రం జలుమూరు

ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలిపుమేరకు మండల కేంద్రంలో మడల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి ఎంపీడీవో కే అప్పలనాయుడు మండల విద్యాశాఖ అధికారులు బి మాధవరావు ప్రసాదరావు పంచాయతీ విస్తరణ అధికారి పి ఉమామహేశ్వరరావు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భోజన నాణ్యతలు తప్పనిసరి : రీజనల్ డైరెక్టర్ రవీంద్ర

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణం లోని అన్నా క్యాంటీన్ ద్వారా అందిస్తున్న భోజనంలో నాణ్యతలు తప్పనిసరిగా పాటించా లని రీజనల్ డైరెక్టర్ విశాఖపట్నం వి రవీంద్ర అన్నా రు. శనివారం అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు. అందులో భాగంగా పరిసరాలు పరిశుభ్రత పై ఆగ్ర హం చెందారు. ప్రభుత్వం ఎంతో శక్తితో పేదలకు నాణ్యమైన భోజన సౌకర్యం కల్పించాలని ఉద్దే శంతో ఏర్పాటు చేసిన ఈ పథకానికి సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సామా గ్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కమిష నర్ బాలాజీ ప్రసాద్ తో కలిసి క్యాంటీన్లో భోజనం చేశారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా ఆలయంలో ఆర్ డి రవీంద్ర మొక్కలు నాటారు. పురపాలక సంఘ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి రోడ్డుపై భద్రత - వాహనాదారులదే బాధ్యత : ఎస్ఐ

విశాలాంధ్ర-పొందూరు: ప్రయాణికులను క్షేమంగా గమ్యానికి చేర్చాలంటే వాహనదారులు రహదారిపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని ఎస్ఐ సత్యనారాయణ శనివారం వాహనదారులకు క్లుప్తంగా వివరించారు. మండలం రాపాక సెంటర్లో ప్రయాణికులను గమ్యానికి చేర్చే దశగా ఆటోలు నడపాలని కోరారు. సర్వేంద్రియాణం నయనాం ప్రధానం అన్న సూక్తులు పాటించాలని ఆదేశించారు. సుమారు 20 మంది ఆటో డ్రైవర్లకు స్థానిక ఎల్వి ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రంలో కంటి పరీక్షలు చేయించారు. దూర దృష్టి తక్కువగా ఉంటే అశ్రద్ధ చేయకుండా జాగ్రత్త పడాలని డ్రైవర్లకు ఆదేశించారు. మీరు నిర్లక్ష్యం చేస్తే ప్రమాదాలు జరిగి ప్రజలకు ఇబ్బంది పెట్టొద్దని డ్రైవర్లకు కోరారు. అంధత్వం రాకుండా ముందు జాగ్రత్తగా ఆకుకూరలు,క్యారెట్ వంటి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. మీ ఆరోగ్య భద్రంతో ప్రయాణికుల ఆరోగ్యాన్ని భద్రంగా గమ్యానికి చేర్చాలని ఆదేశించారు. చెడు అలవాట్లకు లోనై మీ కంటికి అంతర కుసుమలు చోకేటట్లు చేసుకోవద్దు అంటూ తెలిపారు. ఇష్ట రాజ్యాంగా స్పీడ్ పెంచి ఆటోలు నడిపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నేడున్న పరిస్థితుల్లో డ్రైవింగ్లో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు వృత్తి విద్యలో శిక్షణ



విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కొత్తపాలెం కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదువుతున్న కొంతమంది విద్యార్థినిలకు వృత్తివిద్యలో శిక్షణకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కు ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులకు ఈనెల 19న శిక్షణ ప్రారంభించి ఈనెల 29 వరకు కొనసాగుతుందని ప్రిన్సిపాల్ పోల్లాయి లక్ష్మీదేవి తెలిపారు.ఐటీ కోర్సులు పూర్తిస్థాయి అనుభవం కోసం విద్యార్థులు అన్ని విషయాలను నేర్చుకుంటున్నారు. కంప్యూటర్ హార్డ్వేర్, సాఫ్ట్వేర్, వాటిపై నైపుణ్యానికి తోడు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన విషయాలపై అవగాహన పెంపొందిస్తామని తెలిపారు.ఈ ఇంటర్నెట్ షిప్ యొక్క ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ పోల్లాయి లక్ష్మీదేవి మరియు వృత్తి విద్యా శిక్షకురాలు భావన సాయిశ్రీ విద్యార్థినిలకు తెలియజేశారు.

ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-కొత్తూరు : భద్రత సదస్సులో భాగంగా పోలీసులు కొత్తూరు ఆటో డ్రైవర్లందరికీ కొత్తూరు సిఐ చింతాడ ప్రసాద్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలను ప్రముఖ కంటి డాక్టర్ ఇప్పిలి జానకి రామయ్య నిర్వహించారు. కంటి పరీక్షలు చేసికంటి డ్రాప్స్ ఇచ్చారు.

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని, ఢిల్లీదాకా తెలుగువారి సత్తా చాటారంటూ ఎన్టీఆర్ని కొనియాడారు. నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ సూర్యమహల్ కూడలి, 80 అడుగుల రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే శంకర్ అంజలి ఘటించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ చరిత మరువని నటనా కౌశలం.. తెలుగు నుడికారంపై మమకారం.. పార్టీని స్థాపించిన ఎనిమిది నెలల్లోనే అధికార కైవసం.. ఇలా మాట్లాడుకుంటే స్ఫురణకు వచ్చే ఒకే ఒక పేరు నందమూరి తారక రామారావు అని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రారంభించిన రూ.2లకే కిలో బియ్యం పథకం ఎంతో మేలైనది, ఎందరికో అనుసరణీయమైంది" అని చెప్పారు. ఢిల్లీ రాజకీయాల్లో గుర్తింపునకు నోచుకోక, తెలుగు జాతి ఖ్యాతి మసకబారుతున్న తరుణంలో తెలుగువారి 'ఆత్మ గౌరవం' అనే నినాదంతో ఎన్నికల బరిలో ఎన్టీఆర్ నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శిర రమణయ్య, మాదారపు వెంకటేష్, అరవల రవీంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హిరమండలం/పాతపట్నం: తెలుగుదేశం పార్టీ

వ్యవస్థాపకులు, కీ"శే నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా, పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో పాతపట్నం కార్యాలయంలో "ఎన్టీఆర్ వర్ధంతి" వేడుకలు మరియు "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" (మహా రక్తదాన) కార్యక్రమం మరియు ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేసారు.లెజెండరి బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో సుమారు 203 యూనిట్స్ డొనేట్ చేయడం జరిగింది. ఈ వర్ధంతి వేడుకలల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలో పాల్గొని, రక్తదానం చేసి అన్న ఎన్టీఆర్ కు ఘణమైన నివాళులు అర్పిచారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎన్ టీ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

ఎచ్చెర్ల: తెదేపా వ్యవస్థాపకులు, దివంగత మాజీ

ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతిని ఎచ్చెర్ల, ఎస్ఎంపురంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎచ్చెర్లలో ఎన్టీఆర్ చిత్రపటానికి, ఎస్ఎంపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఎంపురంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎచ్చెర్లలో నిర్వహించిన కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు బెండు ల్లేశ్వరరావు, నేతలు వావిలపల్లి రామకృష్ణ, గాలి వెం కటరెడ్డి, బోర శ్రీనివాసరావు, మెండ రాజారావు, పైడి అన్నంనాయుడు, సంధ్యా గజపతి, మూకళ్ల భాస్కరరావు, గట్టెం శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: తెలుగువారిని గుర్తింపు తెచ్చిన మహా నాయకుడు, టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి

తారక రామారావు అని టిడిపి శ్రేణులు అన్నారు. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండలంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్ ఆధ్వర్యంలో స్థానిక చిన్న బజార్ పార్క్, పాత ప్రభుత్వ ఆసుపత్రి, జగతిమెట్ట జంక్షన్ లోని ఉన్న తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులను టిడిపి శ్రేణులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివని కొనియాడారు. ఎన్టీఆర్ ఆదర్శాలు ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త అనుసరించి కొనసాగించాలని కోరారు. తెలుగువారి ఆత్మగౌరవ ప్రతిష్టను చాటి చూపిన మహా నాయకుడని అన్నారు. ఆయన ఆదర్శాలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: మండల కేంద్రం టీడీపీ

వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మరణించి నేటికి 29 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆయన వర్ధంతి ని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) ఆధ్వర్యంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు తరలి రాగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి తీర్చేలా పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నరసన్నపేట: తెలుగు వారి కీర్తిని నలుమూలలా

ప్రపంచానికి చాటిన మహనీయుడు, ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత డా.నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పట్టణంలో ఆదివారపు పేట వీధిలో టిడిపి ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే, రమణమూర్తి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే సిద్ధాంతంగా పార్టీని స్థాపించి, అతి కొద్ది కాలంలోనే ప్రజాదరణతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రజల మన్ననలు పొందారన్నారు. సమాజమే దేవాలయం అని, ప్రజలే మా దేవుళ్ళు అని అన్నగారి సిద్ధాంతంతో ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, పంచాయితీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, నీటి సంఘాల అధ్యక్షులు, వార్డు మెంబర్లు ఉన్నారు.

జలుమూరు: తెలుగు జాతి ఖ్యాతిని దేశ

నలుమూలల చాటి చెప్పిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా జలుమూరు మండలం టెక్కలి పాడు గ్రామంలో గ్రామ యువత నిర్వహించిన రక్తదానం శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సినిమా చరిత్రలో కొన్ని దశాబ్దాల పాటు తిరుగులేని కథ నాయకునిగా దేవుడు ఎలా ఉన్నాడు అంటే అది ఎన్టీ రామారావు వేనని రుజువు చేసిన మహానటుడని రమణమూర్తి అన్నారు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి పేదవాడికి కూడా అందాలని పార్టీని స్థాపించారని ఆయన అన్నారు ఆయనతోపాటు మండల పార్టీ నేతలు అభిమానులు పాల్గొన్నారు.

సోంపేట: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్

వర్ధంతి సందర్భంగా ఈ మండలం మాకన్నపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావ మాట్లాడారు. పేదల సంక్షేమానికి, గ్రామీణ అభివృద్ధికి ఎన్టీఆర్ పెద్దపీట వేశారని అన్నారు. పేదల గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి హృదయాల్లో ఆయన పదిలంగా ఉంటారని, ఆయన ఈ దేశ రాజకీయాలకు ఒక స్ఫూర్తి అని అన్నారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సోంపేటలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మెయిన్రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఔన్నత్యాన్ని గూర్చి మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు బీన ఆనంద్, బీన ఈశ్వరరావు, నిట్ట గోపాల్, మద్దు రాజారావు, చల్ల బాబూరావు, ప్రదీప్ బెజ్జో తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేత విశ్వక్సేన్‌కు మాతృ వియోగం



విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ విశ్వక్సేన్ మాతృమూర్తి కాంతిశ్రీ శనివారం మృతిచెందారు. కొం తకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. కాంతిశ్రీ మృతిపట్ల డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేస్తూ, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడ దల చేశారు. జనసేన ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఆమె పనిచేశారు. ఈమె ఇద్దరు కుమారులు విశ్వక్సేన్, వి నీల్ ప్రస్తుతం క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. విశ్వక్సేన్ పార్టీ ఎచ్చెర్ల ఇన్చార్జిగా, రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యకలాపాల నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అలాగే వినీల్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగంలో పనిచేస్తున్నారు. ఈమె మరణవార్త తెల సుకున్న స్థానిక శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు తోటపాలెం రోడ్లోని వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈమె మృతిపట్ల పలువురు కూటమి నేతలు సంతాపం వ్యక్తంచేశారు.

సమిష్టి కృషితోనే వర్సిటీ ప్రగతి : వీసీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ మరింత ప్రగతి పథంలో పయనించాలంటే సమిష్టి కృషి అవసరమని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వీసీగా ప్రొఫెసర్ రజని బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం వర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ సహకారం, వర్సిటీ వర్గాల అంకితభావంతో రానున్న రోజుల్లో వర్సిటీ మరింత అభివృద్ధి దిశగా నడపనున్నట్టు చెప్పారు. వర్సిటీకి మానవ, ఆర్థిక వనరుల సమస్యలు ఉన్నప్పటికీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సంక్షేమానికి, అకడమిక్ వ్యవహారాల బలోపేతానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. వర్సిటీ వర్గాల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నాక్ గ్రేడింగ్కు మరోసారి సిద్ధం కావాలని, వర్సిటీ గ్రీన్ క్యాంపస్గా తయారుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2.25లక్షలు సహాయం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం గొల్లగండి సచివాలయంలో సంక్షేమ మరియు విద్యాసహాయకునిగా పని చేస్తూ ప్రమాదవశాత్తు గత ఏడాది ఆగస్టు 22న రోడ్డుప్రమాదంలో మృతి చెందిన రట్టి జయరాం కుటుంబానికి జిల్లాలోని సహెూద్యోగులు 2లక్షల 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. జిల్లా సంక్షేమ మరియు విద్య, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగల తిరుపతిరావు ఆధ్వర్యంలో పలువురు సంక్షేమ ఉద్యోగులు కలిసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. మృతుడు భార్య శోభారాణి కారుణ్య నియామకానికి తమ సంఘం తరపున తప్పకుండా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ యువరాజు, గౌరవ అధ్యక్షుడు రమేష్, పాపారావు, కిషోర్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రముక్కాంలో రోడ్డుభద్రతపై అవగాహన

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం తీర గ్రామమైన ఎర్రముక్కాంలో సీఐ మంగరాజు బారువ ఎస్సై హరిబాబునాయుడు ఆధ్వర్యంలో శనివారం రోడ్డుభద్రత వారోత్సవాలు నిర్వహించారు. స్థానికులతో సీఐ రోడ్డుభద్రతపై పలు విషయాలు వివరించి అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సురెన్స్ తప్పకుండా ఉండాలని సూచించారు. రోడ్లపై అతివేగంగా ప్రయాణించడం అనర్థదాయకమని అన్నారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆయా కుటుంబాల్లో చీకట్లు నింపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంచిగా జీవించడానికి ప్రయాణంలో తప్పకుండా జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు.